ఆంధ్రజ్యోతి


గరిష్ఠం 31.0
కనిష్ఠం 24.4
***

ANDHRAJYOTHY

నల్లగొండ

5

శనివారం 21 సెప్టెంబరు 2024



**ప్రాజెక్టుల నీటిమట్టం**

| ప్రాజెక్టు | పూర్తిస్థాయి | ప్రస్తుతం | ఇన్‌ఫ్లో | అవుట్‌ఫ్లో |
|---|---|---|---|---|
| | నీటి మట్టం (అడుగులు) | | (క్యూసెక్కులు) | |
| సాగర్ (టీఎంసీలు) | 590 (312.5050) | 589.80 (311.4474) | 37,116 | 31,115 |
| మూసీ (టీఎంసీలు) | 645 (4.46) | 643.63 (4.10) | 207.40 | 625.94 |
| పులిచింతల (టీఎంసీలు) | 175 (45.77) | 174.93 (45.66) | 28,839 | 33,640 |

చికెన్ ధరలు | లైవ్ : రూ.130 | డ్రెస్ : రూ.186 | స్కిన్‌లెస్ : రూ.210



సమీక్షలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# ప్రాజెక్టుల పనులు ఇక చకచకా

ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనులన్నీ ఇకపై పరుగులు పెట్టనున్నాయి. ప్రతిష్ఠాత్మక ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం మొదలు డిండి ఎత్తిపోతల పథకం, ఇతర రిజర్వాయర్లు, మూసీ కాల్వల ఆధునికీకరణ, ఏఎమ్మార్పీ హైలెవల్ కెనాల్ లైనింగ్, నెల్లికల్లు సహా మిగతా మినీ ఎత్తిపోతల పథకాల పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తిచేసేందుకు క్యాలెండర్ వారీగా లక్ష్యం నిర్ణయించారు. శుక్రవారం జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ప్రాజెక్టు పనులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడే సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పనులపై దిశానిర్దేశం చేశారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ)

- ఎస్ఎల్‌బీసీ పూర్తికి మూడేళ్ల గడువు
- డిండి ఎత్తిపోతలకు నీరందించే ఏదుల కాల్వ పనులు చేపట్టాలని ఆదేశం
- ఎస్ఎల్‌బీసీని సందర్శించి, సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం, మంత్రులు

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు టన్నెల్ తవ్వకానికి అయ్యే వ్యయాన్ని నెలనెలా పెండింగ్ లేకుండా అందిస్తామని, కనీసం రూ.14కోట్లు మొదలు, రూ.35కోట్ల వరకు ఎంత వ్యయమైతే అంత వెనువెంటనే ఇస్తామని, పనులు ఆగకుండా నిర్వహించాలని డిప్యూటీసీఎం భట్టి సూచించారు. ప్రాజెక్టును గరిష్ఠంగా 2027 సెప్టెంబరు 20 నాటికి పూర్తిచేసి నీరందిస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను నిర్దిత గడువులోగా పూర్తిచేసేందుకు తామంతా కంకణబద్ధులమై ఉన్నామని రోడ్లు,భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మూడుగంటల పాటు జరిగిన సమీక్షలో అన్ని ప్రాజెక్టులపై స్పష్టమైన ప్రతిపాదనలను ఎమ్మెల్యేలు అందించగా, అధికారులతో చర్చించి వాటి పూర్తికి అవసరమైన కార్యాచరణను మంత్రులు ప్రకటించారు. ఆర్థికశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇరిగేషన్ ఈఎన్‌సీ అనిల్‌కుమార్, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### 2027 నాటికి ఎస్ఎల్‌బీసీ పూర్తయ్యేలా కార్యాచరణ

కీలకమైన ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గాన్ని, దానికి అనుసంధానంగా చేపట్టాల్సిన నక్కలగండి, పెండ్లిపాకల రిజర్వాయర్ పనులను 2027 సెప్టెంబరు 20 నాటికి పూర్తిచేయాలని నిర్ణయించారు. ఏ నెల బిల్లులను ఆ నెల చెల్లిస్తామని ఉపముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సొరంగం తవ్వకానికి నెలకు రూ.14కోట్ల నుంచి రూ.35కోట్ల వరకు వ్యయమవుతుందని ఇంజనీర్లు,ఏజెన్సీ ప్రతినిధులు వెల్లడించగా, ఆ మేరకు బిల్లులు వెనువెంటనే ఇస్తామని, పనులు ఆపకుండా నిర్వహించాలని సూచించారు. నక్కలగండి రిజర్వాయర్‌లో ముంపునకు గురయ్యే నిర్వాసితుల ప్యాకేజీ విషయమై మానవతాదృక్పథంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

### డిండి ఎత్తిపోతల ప్రధానకాల్వకు రూ.2వేల కోట్లు

డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు ప్రాజెక్టులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని సేకరించే కాల్వ పనులను చేపట్టాలని నిర్ణయించారు. రూ.2వేల కోట్లతో ఈ పనులకు టెండర్లు ఆహ్వానించాలని సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా ఈ పథకంలో భాగంగా నిర్మిస్తున్న రిజర్వాయర్లకు పెండింగ్‌లో ఉన్న భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వాలని సూచించారు.

### పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి, బునాదిగాని కాల్వలకు నిధులు

జిల్లాలోని భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాల్లోని 65వేల ఎకరాలకు సాగునీరందించే బునాదిగాని కాల్వ, ధర్మారెడ్డిపల్లికాల్వ, పిల్లాయిపల్లి కాల్వల ఆధునికీకరణకు అవసరమైన రూ.650కోట్ల నిధులు అందజేస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు ప్రకటించారు. ఈ కాల్వలు పూర్తయితే గ్రావిటీతో ఎలాంటి ఖర్చులేకుండా రైతులకు సాగునీరందుతుందని వెల్లడించారు.

### మూసీ కాల్వలపై మోటార్ల నియంత్రణ

మూసీ కాల్వల కింద స్థిరీకరించిన దిగువ ఆయకట్టుకు నీరందడం లేదని, కాల్వలపై ఎక్కడికక్కడ మోటార్లు ఏర్పాటు చేయడంతో ఈ పరిస్థితి తలెత్తిందని, చిన్నరైతులు, కాల్వల వెంబడి ఉన్న రైతులే కాకుండా 25 నుంచి 30కిలోమీటర్ల దూరం వరకు మోటార్లు ఏర్పాటుచేసి నీటిని తరలిస్తున్నారని, వీటిని నియంత్రించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సమావేశం దృష్టికి తెచ్చారు. దీంతో శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి కలగజేసుకొని వాటిని తొలగించలేమని, అయితే మోటార్లకు విద్యుత్‌ను 10 గంటలే ఇచ్చేలా నియంత్రణ చర్యలు చేపడితే ఆయకట్టు చివరి వరకు నీరందించవచ్చని, ఆ దిశగా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

### మినీ ఎత్తిపోతలను ఏడాదిలోగా పూర్తిచేయించాలి

జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో చేపట్టిన మినీ ఎత్తిపోతల పథకాలను ఏడాది గడువులోగా పూర్తిచేసి నీరందించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. ఎమ్మెల్యేల సూచనల మేరకు ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీలు పనిచేయాలని, పనులు ఎక్కడా నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



సొరంగ మార్గాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, వెంకట్‌రెడ్డి, ఎంపీ రఘువీర్, ఎమ్మెల్యేలు



బోరింగ్ యంత్రం నమూనాను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం, మంత్రులు

### ఏఎమ్మార్పీ కాల్వలకు లైనింగ్, బ్రాహ్మణవెల్లంలకు నిధులు

దేవరకొండ, నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గాల్లో 2.40లక్షల ఎకరాలకు సాగునీరు, 175 చెరువులకు నీటిని అందించే ఏఎమ్మార్పీ హైలెవల్ కెనాల్, డిస్ట్రిబ్యూటరీ తూముల మరమ్మతులు, కట్టల పటిష్ఠం, కాల్వకు పూర్తిగా లైనింగ్‌కు నిధులు కేటాయించాలని మంత్రి వెంకట్‌రెడ్డి కోరగా అందుకు డిప్యూటీ సీఎం భట్టి అంగీకరించారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఉదయసముద్రం-బ్రాహ్మణవెల్లంల కాల్వలకు అవసరమైన సుమారు రూ.450కోట్ల నిధులను మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, తక్షణం భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఏఎమ్మార్పీ నాలుగో పంపును నాలుగు రోజుల్లో పనిచేయించాలని, ఐదో పంపును కూడా సిద్ధం చేయాలని శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, మంత్రి వెంకట్‌రెడ్డి సూచించగా, ఆ మేరకు ఇంజనీర్లకు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.

### ప్రాజెక్టుల పూర్తికి అన్నివిధాల సహకరిస్తాం



ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలను నిర్దిత గడువులోగా పూర్తిచేసేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తాం. అన్ని పథకాలకు అవసరమైన నిధులిస్తాం. రానున్న మూడేళ్లలో జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి సస్యశ్యామలం చేస్తాం.

- మల్లు భట్టి విక్రమార్క, ఉపముఖ్యమంత్రి

### సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేయాలి



ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు ఉద్దేశించిన ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల, మూసీ కాల్వలు, ఇతరఎత్తిపోతల పథకాల పనులన్నింటినీ నిర్దిత గడువులోగా పూర్తిచేసేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి. జిల్లా అభివృద్ధే అందరి లక్ష్యంగా ఉండాలి. క్షేత్రస్థాయిలో పనులు వేగవంతంగా చేసేందుకు ఈ సమీక్ష దోహదపడుతుంది.

- గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్


### ప్రాజెక్టులు, ఎత్తిపోతల పనులు పూర్తిచేస్తాం



ఉమ్మడి జిల్లాలో అన్ని సాగునీటి ప్రాజెక్టులు, కాల్వలు, పెండింగ్ ఎత్తిపోతల పథకాలను క్యాలెండర్ ప్రకారం పూర్తిచేయిస్తాం. రానున్న మూడేళ్లలో నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. అందుకోసం ప్రణాళికాయుతంగా తామంతా కలిసికట్టుగా వ్యవహరిస్తాం. ఎస్ఎల్‌బీసీ, డిండి, ఇతర ఎత్తిపోతల పథకాల పనులను సమాంతరంగా కొనసాగించేలా చర్యలు తీసుకుంటాం.

- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భారీనీటిపారుదలశాఖ మంత్రి

### ఎస్ఎల్‌బీసీ పూర్తిచేస్తాం



జిల్లాలో 4.30లక్షల ఎకరాలకు సాగునీరందించే ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గంతో పాటు, డిండి, బ్రాహ్మణవెల్లంల, మూసీ కాల్వలు, ఎత్తిపోతల పథకాల పనులను పూర్తిచేయిస్తాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాను పట్టి పీడిస్తున్న ఫ్లోరోసిస్ మహమ్మారిని శాశ్వతంగా వదిలించడమే తమ ఏకైక లక్ష్యం. అందరం కలిసి ఈ లక్ష్యాన్ని సాధించి తీరుతాం. నిధులు, ప్రయాసలకు లోనవకుండా పనులు పూర్తిచేసి నల్లగొండను బంగారు కొండగా మారుస్తాం.

- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రోడ్లు, భవనాలశాఖ మంత్రి

### కేంద్ర అనుమతుల సాధన బాధ్యత ఎంపీ రఘువీర్‌కు

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులో కీలకమైన అటవీ, పర్యావరణ అనుమతులు సాధించే బాధ్యతలను ఎంపీ కుందూరు రఘువీర్ పర్యవేక్షించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. ఢిల్లీలో సంబంధిత అటవీ, పర్యావరణ శాఖ అధికారులను కలిసి ఈ అనుమతులు త్వరగా వచ్చేలా కృషి చేయాలని చెప్పగా, అందుకు ఎంపీ అంగీకరించారు. అదేవిధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని దున్నపోతులగండి ఎత్తిపోతలకు పాత మోటార్లు కాకుండా కొత్త మోటార్లు ఏర్పాటు చేయించాలనే విషయం ఈఎన్‌సీ వద్ద పెండింగ్‌లో ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంత్రి దృష్టికి తేగా, మంత్రి ఈఎన్‌సీని ఉద్దేశించి ఆ మోటార్ల విషయాన్ని ఎంపీ రఘువీర్‌తో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

## ఆధునిక పద్ధతుల్లో అధిక దిగుబడులు సాధించాలి

**జిల్లా వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్**



శాఖాపురంలో రైతులతో మాట్లాడుతున్న డీఏవో.

**నిడమనూరు, సెప్టెంబరు 20:** రైతులు ఆధునిక పద్ధతుల్లో పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రావణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని శాఖాపురం గ్రామంలో పంటపొలాలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని సూచించారు. ఎరువులు, పురుగు మందులు వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులో మాత్రమే వినియోగించాలన్నారు. ప్రభుత్వం ప్రతీ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర ఇవ్వడంతో పాటు ఈ సారి బోనస్ ఇస్తుందన్నారు. అనంతరం నిడమనూరులో ప్రాథమిక సహకార సంఘంలో యూ రియా విక్రయాలను పరిశీలించి, సీజన్‌లో వరి సాగు పెరిగినందున రైతుల అవసరాల మేర కు యూరియాను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయాన్ని సందర్శించి రైతులకు సిబ్బంది అందుబాటులో ఉంటూ సాగులో సరై న మెళకువలు అందించి అధిక దిగుబడులు సాధించేందుకు దోహదపడాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి మునికృష్ణయ్య, ఏఈవోలు క్రాంతికుమార్, విజయచంద్ర, రైతులు రాజేందర్‌రెడ్డి, గంటెకంపు వెంకటయ్య, ఇజ్రాయిల్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణతో బోధించాలి

**శాలిగౌరారం, సెప్టెంబరు 20:** విద్యార్థుల మానసికస్థితిని అర్థం చేసుకొని క్రమశిక్షణతో కూడిన బోధన అందించాలని డీఈవో బొల్లారపు భిక్షపతి అన్నారు. శుక్రవారం మండలంలోని వల్లాల మోడల్ స్కూల్, జడ్పీస్కూల్‌ను డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల, హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. ఆవరణలో ఉన్న కంప చెట్లను, చెత్త చెదారాన్ని తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. వంట సరుకులను పరిశీలించి పరిశుభ్రంగా, నాణ్యమైన వంట చేసి వడ్డించాలన్నారు. పదో తరగతి విద్యార్థులు 10 జీపీఏ సాధించేందుకు సాయంత్రం 4.15 నుంచి 5.15గంట వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, వల్లాల జడ్పీ స్కూల్ హెచ్‌ఎం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

**సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ**



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీసీ సంఘం నాయకులు

**నల్లగొండ టౌన్, సెప్టెంబరు 20:** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన విధంగా బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలుచేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడ దుడుకు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. డిక్లరేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. కులగణనపై ప్రభుత్వం సానుకూలంగా ఉన్నా కాలయాపన చేయ డం తగదన్నారు. ఇప్పటికైనా వెంటనే మంత్రివర్గంలో తీర్మానం చేసి 42శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల రూ.4500కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్వో రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మిర్యాల యాదగిరి, జిల్లా వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, మునాస ప్రసన్నకుమార్, అలివేణి యాదవ్, బక్కతట్ల వెంకన్న యాదవ్, వల్ల కీర్తి శ్రీనివాస్, ముత్యాలు, పాల్గొన్నారు.

## విద్యాశాఖలో మళ్లీ సర్దుబాటు

**ఉత్తర్వులు జారీ**



**భువనగిరి టౌన్, సెప్టెంబరు 20:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అర్హులైన ఉపాధ్యాయులతో బోధించే లక్ష్యంతో ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఉపాధ్యాయుల సర్దుబాటుకు పాఠశాల విద్యాశాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యాయుల సర్దుబాటు అధికారాలను కలెక్టర్‌కు అప్పగించింది. 2021లో జారీచేసిన జీవో నెంబర్ 25 రేషనలైజేషన్ మార్గదర్శకాల ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. దీంతో ఉమ్మడి జిల్లాలో కొన్ని పాఠశాలలో అవసరానికి మించి ఉన్న ఉపాధ్యాయులు, కొరత ఉన్న పాఠశాలల్లో పనిచేయాల్సి ఉంటుంది. అయితే విద్యాశాఖ నిర్ణయంతో పలు ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లు, ఇతర ఉపాధ్యాయుల కొరత తాత్కాలికంగా తీరనుంది. కాగా, ఉమ్మడి జిల్లాలో 3,210 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 9వేల మంది ఉపాధ్యాయులు పని చేస్తుండగా, 2,11,009 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు.

### ప్రతి 40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరి..

విద్యార్థుల సంఖ్యమేరకు ఉపాధ్యాయులు ఉండాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రతీ 40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. అలాగే ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ అసిస్టెంట్ సబ్జెక్ట్ టీచర్స్ ఉండాలి. అయితే యూపీఎస్‌లలో 6,7,8 తరగతుల్లో 1 నుంచి 20మంది విద్యార్థులు ఉండే పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు తప్పనిసరి. అందులో ఒకరు సబ్జెక్ట్ టీచర్ కాగా, మరొకరు భాషా పండితుడు ఉండాలి. 21 మంది పైబడి విద్యార్థులు ఉండే పాఠశాలలో విధిగా నలుగురు సబ్జెక్ట్ టీచర్లు ఉండాలి.

### గతంలో పలు ఆరోపణలు

విద్యాశాఖలో కొన్ని విద్యాసంవత్సరాలుగా ఉపాధ్యాయుల సర్దుబాటు నడుస్తుండగా, ఏటా పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తొలుత కాంప్లెక్స్ పాఠశాల పరిధిలోని పాఠశాలల్లో ఉపాధ్యాయు ల అవసరం ఉంటే అదే కాంప్లెక్స్ పరిధిలో అదనంగా ఉన్న వారిని సర్దుబాటు చే యాలి. ఆ కాంప్లెక్స్ పరిధిలో అదన పు ఉపాధ్యాయులు లేకుంటే మండల పరిధి నుంచి సర్దుబాటు చేయవచ్చు. మండలంలో అందుబాటు లేకుంటే పక్క మండలాల నుంచి, చివరగా జిల్లా యూనిట్‌గా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసే వెసులుబాటును రాష్ట్ర విద్యాశాఖ కల్పించింది. అయితే దీన్ని అవకాశంగా తీసుకున్న పలువురు ఎంఈవోలు, ఉపాధ్యాయులు వారికి అనుకూలమైన ప్రాంతాలకు వచ్చేందుకు పైరవీలు నడిపారు. ఈ వ్యవహారంలో డబ్బు చేతులు మారడంతో ఉపాధ్యాయులు వారనుకున్న ప్రాంతాలకు సర్దుబాటు పేరుతో వెళ్లినట్టు గతంలో పలువురు ఉపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆరోపణలు చేశారు. అయితే ఈ వ్యవహారాన్ని కొందరు డీఈవోలు సైతం పట్టించుకోపోవడంతో విద్యాశాఖ అబాసుపాలైంది. మళ్లీ రాష్ట్ర విద్యాశాఖ ప్రస్తుత విద్యాసంవత్సరంలో సర్దుబాటుకు వెసులు కల్పించిన నేపథ్యంలో ఈ సారైనా అక్రమాలకు తావులేకుండా ఉపాధ్యాయుల సర్దుబాటు పూర్తిచేయాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

**పాఠశాలల్లో ఉపాధ్యాయుల కేటాయింపు ఇలా..**

| ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యార్థులు | టీచర్లు | ఉన్నత పాఠశాల విద్యార్థులు | టీచర్లు |
|---|---|---|---|
| 1-10 | 1 | 1-220 | 7 |
| 11-60 | 2 | 221-250 | 8 |
| 61-90 | 3 | 251-280 | 9 |
| 91-120 | 4 | 281-310 | 10 |
| 121-152 | 5 | 311-340 | 12 |
| 153-200 | 6 | 341-370 | 13 |
| ప్రతీ 40 మందికి ఒకరు | | 371-400 | 14 |

### డీఎస్సీ అభ్యర్థులు వచ్చే ముందు సర్దుబాటు ఎందుకో?

ఇటీవల ప్రభుత్వం 11,062 పోస్టులకు డీఎస్సీని నిర్వహించింది. నల్లగొండ జిల్లాలో 605, సూర్యాపేటలో 386, యాదాద్రిలో 277 పోస్టులకు అభ్యర్థులు పరీక్ష రాశారు. జూలై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు పరీక్షలు జరగ్గా, ఇప్పటికే ఫైనల్ కీని విడుదల చేసింది. ఈ కీలో కూడా తప్పులు ఉన్నాయని అభ్యర్థుల ఆందోళనల నేపథ్యంలో తప్పులను సవరించి ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో జీఆర్‌ఎల్ (జనరల్ ర్యాంక్ లిస్ట్)ను విడుదల చేయాలని విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. అదే జరిగితే వచ్చే నెలలో నియామక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. వచ్చే నెల 2వ తేదీ నుంచి 14వ తేదీ వరకు పాఠశాలలకు దసరా సెలవులు ఉన్నాయి. ఈ లోగా ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సర్దుబాటు ప్రక్రియ చేపట్టడంపై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

**డీఎంహెచ్‌వో శ్రీనివాస్**



శాలిగౌరారం ఆస్పత్రిలో విలేకరులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్

**శాలిగౌరారం, సెప్టెంబరు 20:** రోగులకు వైద్య సేవలు అందించే విషయంలో వైద్య సిబ్బంది అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అందుతున్న సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఓపీ రికార్డు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆస్పత్రిలోని అన్ని గదులు, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కాలనుగుణమైన వ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత తరుణంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యానికి తావులేకుండా మెరుగైన సేవలందించాలన్నారు. కొంత మంది సిబ్బంది చుట్టపుచూపుగా వచ్చి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, ఇక నుంచి తాను ఈ ఆస్పత్రిపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. 24గంటలు వైద్య సేవలు అందించేందుకు షిఫ్టుల వారీగా సిబ్బందికి డ్యూటీలు వేస్తున్నామని, విధులను సక్రమంగా నెరవేర్చని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్టాఫ్ నర్సుల కొరత వాస్తవమేనని, పోస్టులు భర్తీ కాగానే అన్ని ఆస్పత్రుల్లో నియమిస్తామన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమై నెలవారీ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, క్షయ నివారణ జిల్లా అధికారి కల్యాణ చక్రవర్తి, మండల వైద్యాధికారి సూర్య శిల్ప, తదితరులు పాల్గొన్నారు.


## కంట్రిబ్యూటర్లు కావలెను

నల్లగొండ జిల్లాలో ఈ క్రింది సెంటర్ల నుంచి వార్తలు సేకరించేందుకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. అభ్యర్థులు స్థానిక స్థితిగతులపై స్పష్టమైన అవగాహన, నిష్పాక్షిక దృక్పథం, విషయాన్ని చక్కని తెలుగులో రాయగల సామర్థ్యం కలిగి ఉండాలి. ఆసక్తి ఉన్నవారు రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు హాజరు కావలసి ఉంటుంది.

**కావలసిన సెంటర్లు**

నకిరేకల్ టౌన్, నల్లగొండ విద్య, నల్లగొండ వైద్యం, నాంపల్లి, గుర్రంపోడు

రాతపరీక్ష తేదీ : 21.09.2024, శనివారం
సమయం : ఉదయం 10 గంటలకు
స్థలం : నల్లగొండ ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయం

న్యూస్ నెట్‌వర్క్ ఆంధ్రజ్యోతి

సంప్రదించవలసిన చిరునామా

ఆంధ్రజ్యోతి యూనిట్‌కార్యాలయం :
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వేనెం. 1617, అద్దంకి బైపాస్‌రోడ్, AMRP కెనాల్ వద్ద, ఆర్జాలబావి గ్రామము, నల్లగొండ. 508001.
Cell: 9985411381 Email: bm.nlg@andhrajyothy.com

# అంతర్రాష్ట్ర కాపర్ దొంగల ముఠా అరెస్టు

**ముగ్గురి అరెస్టు, రూ. 4.5 లక్షలు స్వాధీనం**

**జడ్చర్ల, సెప్టెంబరు 20 :** సోలార్‌ప్లాంట్లలో వైర్‌ల చోరీకి పాల్పడి, అందులోని కాపర్ విక్రయించే అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్నట్లు మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. జడ్చర్ల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డోన్ మండలంలోని ద్రోణాచాలం, నల్గొండ జిల్లాకు చెందిన 11 మంది సభ్యులు ముఠాగా ఏర్పడ్డారు. బోయిన్‌పల్లి సమీపంలోని సోలార్ ప్లాంటులో కేబుల్ దొంగిలించి, కేబుల్ కరగబెట్టిన అనంతరం వచ్చే కాపర్‌ను విక్రయించేవారు. ముఠాలోని ముగ్గురు వ్యక్తులు ఆటోలో మిడ్జిల్ నుంచి జడ్చర్లకు వస్తుండగా మున్ననూరు వద్ద జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, మిడ్జిల్ ఎస్సై శివకేశవ నాయుడులు వాహనాలను తనిఖీ చేపడుతుండగా అనుమానాస్పదంగా కనిపించారు. పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టగా, కేబుల్ వైర్లను దొంగతనం చేసి, వాటిలో నుంచి కాపర్ తీసి విక్రయిస్తామంటూ వెల్లడించారు. చోరీలకు పాల్పడే సందర్భంలో ఉపయోగిస్తున్న ఆటో సరిపోవడంలేదని, పెద్ద ఆటోను కొనుగోలు చేయడానికి వెళ్తూ పట్టుబడ్డారని వివరించారు. 11 మంది సభ్యుల ముఠాలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డోన్ మండలం ద్రోణాచలంకు చెందిన వజ్రగిరి సత్యరాజ్, వజ్రగిరి మధు, పెబ్బేర్‌కు చెందిన మునుగురాయి రామకృష్ణలు పట్టుబడ్డారు. వీరి వద్ద ఉన్న రూ.4లక్షల50వేలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. సోలార్‌ప్లాంట్ల వద్ద ఉదయం వేళల్లో గస్తీ నిర్వహించి, రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడుతారన్నారు. అందులో భాగంగానే మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లి సమీపంలో సోలార్ ప్లాంటులో చోరీకి వచ్చి 11 మంది ముఠా సభ్యులలోని వజ్రగిరి బాలస్వామి, జయరాజులు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందారని వివరించారు. మరో ముగ్గురిని తాజాగా అరెస్టు చేశామని, మరో ఆరుగురు నల్గొండ జిల్లాకు చెందిన ఎరుకలి సుంకన్న, జంగన్నలు, డోన్‌కు చెందిన ఏడుకొండలు, ఎరుకలి మద్దిలేటి, ఎరుకలి నవీన్, నాగమణిలు పరారీలో ఉన్నారని వివరించారు. వీరిపై ఇప్పటికే మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లిలో ఒకటి, రాణిపేటలో రెండు, చిన్నచింతకుంటలో రెండు, అడ్డాకుల, ఆమన్‌గల్, మక్తల్, మానవపాడులో చోరీలు చేయడంతో కేసులు నమోదు అయ్యాయని వివరించారు. ముఠాలో ఎరుకలి సుంకన్న, మృతి చెందిన బాలస్వామిలు ప్రధాన నిందితులని చెప్పారు. స్వాధీనం చేసుకున్న మిడ్జిల్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన 3 కేసులలో రూ. 2.5 లక్షలు, అడ్డాకుల, చిన్నచింతకుంట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులలో రూ. 1.9 లక్షలు, ఆమన్‌గల్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో రూ. 10వేలు ఉన్నాయని వివరించారు. సమావేశంలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, మిడ్జిల్ ఎస్సై శివకేశవ నాయుడు, కానిస్టేబుల్స్ వెంకటేశ్, బాలు, నానులు ఉన్నారు.



జడ్చర్ల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ చేసిన ముగ్గురును చూపిస్తూ, వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

# పాఠశాలలో వంటసామాగ్రి చోరీ

**ప్రముఖుల విగ్రహాలు పాక్షికంగా ధ్వంసం**

**సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో ఘటన**

**హుజూర్‌నగర్, సెప్టెంబరు 20:** హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంప్‌లోగల ప్రాథమిక పాఠశాలలో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వంటసామాగ్రిని చోరీచేశారు. శుక్రవారం ఉదయం ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని, ఇతర ఉపాధ్యాయులు పాఠశాలకు రాగా పాఠశాల తరగతి గదుల తలుపులు ధ్వంసం చేసి ఉండడంతోపాటు వంటగది తాళం తీయడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ ముత్తయ్య సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. పాఠశాల ఆవరణలో ఉన్న మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ, జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాల చెవులు,ముక్కు పగలకొట్టారు. మహాత్మాగాంధీ విగ్రహం తలపై రాళ్లతో కొట్టి గీతలు పెట్టారు. గతంలోనూ రెండుసార్లు ఆ రెండు విగ్రహాలను ధ్వంసం చేయగా, తిరిగి వాటికి మరమ్మతులు చేశారు. అయినప్పటికీ రెండోసారి మళ్లీ సర్వేపల్లి, మహాత్మాగాంధీ విగ్రహాలను ధ్వంసంచేశారు. మూడు తరగతి గదుల తాళాలు పగలగొట్టారు. వాటిల్లో ఏమీ లేకపోవడంతో మధ్యాహ్న భోజనానికి సంబంధించి ఏజెన్సీ నిర్వాహకులు తెచ్చిన సరుకులను దొంగిలించారు. వంట గది తాళాలు పగులగొట్టి వంట గదిలో ఉన్న గ్యాస్‌సిలిండర్, 50కిలోల కందిపప్పు, 30 కిలోల నూనె, 200 కోడిగుడ్లు, 15 కిలోల పెసర పప్పు, ఐదు కిలోల ఉల్లిగడ్డలు, 50కిలోల ఉప్పుబస్తాలు, కేజీ జీలకర్ర ప్యాకెట్, 25 కిలోల చింతపండు దొంగిలించారు. ఎన్నెస్పీ క్యాంప్ పాఠశాల సమీపంలో స్లమ్ ఏరియాలోని తెలిసిన వ్యక్తులే ఈ దొంగతానికి పాల్పడి ఉండవచ్చనే అనుమానం వ్యక్తమవుతోంది. హెచ్‌ఎం సుహాసిని ఫిర్యాదు మేరకు వంట సరుకుల దొంగతనంతో పాటు విగ్రహాలను ధ్వంసం చేసిన ఘటనలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు. తెచ్చిన సరుకులు మొత్తం గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోవడంతో 200 మంది విద్యార్థులు పస్తులేకుండా ఉండేందుకు కిచిడీ వండి వడ్డించారు.


ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ (ఒక రోజు మాత్రమే)

ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి




దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.20pm
వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 1.25pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.40pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.25pm
లక్ష్మీకళ సినిప్లెడ్ - మూసాపేట్ 11.25am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.25pm
NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి
హీరో విశ్వంత్ (కేరింత ఫేమ్) నటించిన 'మ్యూజికల్ లవ్‌స్టోరీ'




సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
RELEASING BY SAHASRA ENTERTAINMENTS THRO PARAM JYOTHI FILMS 9848028739,9299999549

నేడే బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విజయవంతమైన 3వ వారం




సెన్సేషన్ సన్‌షైన్ 70ఎంఎం - ఖైరతాబాద్ 6.30pm
GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి




మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am
NTR CINEMAS 9030161717

4వ వారం



సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

నేడే విడుదల




సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (ఆదివారం నుండి)
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ | మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట | లక్ష్మీకళ సినిప్లెడ్ - మూసాపేట్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

# ఆలకించి పరిష్కరించండి

ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ప్రాజెక్టు పనుల తీరును ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమీక్షలో ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు పలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు.
- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

### అటవీ, పర్యావరణ అనుమతులకు కృషి చేస్తా



ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావాల్సిన అటవీశాఖ, పర్యావరణ అనుమతులకు కృషి చేస్తా. కేంద్ర అటవీశాఖ, పర్యావరణ సంస్థ అధికారులను కలిసి ఈ అనుమతులు సాధిస్తాం. అంతేకాకుండా దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో ఎత్తిపోతల పథకాల పనులు వేగంగా పూర్తయ్యేలా చూస్తాం.
- కుందూరు రఘువీర్, ఎంపీ నల్లగొండ

### లిఫ్ట్ పనులను వేగంగా పూర్తి చేయాలి



మిర్యాలగూడ నియోజకవర్గంలోని దున్నపోతులగండి ఎత్తిపోతల పథకానికి పాతమోటార్లు కాకుండా కొత్త మోటార్లు బిగించాలి. అలాగే నియోజకవర్గంలోని ఇతర ఎత్తిపోతల పథకాలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్వహించిన సమీక్షలో సూచించిన మేరకు వచ్చే పూర్తిచేయాలి. అలాగే నియోజకవర్గానికి రెండు సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలి.
- బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే

### నిర్వాసితులకు పరిహారమివ్వాలి



పిలాయిపల్లి, అలీనగర్, భీమలింగం, వంటి కాల్వలకు రూ.20 కోట్ల వరకు నిధులు అవసరమవుతాయి. వాటిని మంజూరు చేయాలి. అలాగే బస్వాపురం రిజర్వాయర్ నిర్వాసితులు, ముంపు బాధితులకు పరిహారమివ్వాలి.
- కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే

### జిల్లా ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలి



జిల్లా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేందుకు ఈ సమీక్ష ఉపయోగపడుతుందని భావిస్తున్నాం. ఎస్ఎల్‌బీసీని 2027 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నాం. నెల్లికల్ ఎత్తిపోతల పనులను మార్చాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. దాదాపు 40 గ్రామాలకు నీరందించే ఈ పథకాన్ని ముఖ్యంగా గిరిజను రైతులే ఎక్కువగా లబ్ధిపొందనుండడంతో వారికి మరింత ఉపయోగం జరిగేలా ఈ స్కీంని మార్పులు చేపట్టాలని కోరుతున్నాం.
- ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్సీ

### నెల్లికల్ ఎత్తిపోతలకు నిధులు మంజూరు చేయాలి



సాగర్ నియోజకవర్గంలో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఏకైక ప్రాజెక్టు నెల్లికల్ ఎత్తిపోతల పథకానికి రూ.664 కోట్లు మంజూరైనా పనులు చేపట్టలేదు. దీన్ని దశలవారీగా చేపట్టాలని ఇటీవల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్వహించిన సమీక్షలో నిర్ణయించాం. 25 ఎకరాల అటవీభూమిని సేకరించాల్సి ఉంది. ఈ పనులు ముందుకు సాగేలా త్వరగా నిధులు మంజూరు చేయాలి.
- కుందూరు జయవీర్‌రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే

### మూసీ కాల్వలపై మోటార్లు నియంత్రించాలి



మూసీ కాల్వకు నిధులు ఇస్తే ఆ పనులు పూర్తిచేశాం. నియోజవర్గంలోని చిట్యాల మండలం వరకు నీరొచ్చి, పంటలకు ఉపయోగపడడంతో రైతాంగం సంతోషంగా ఉంది. అలాగే ఈ కాల్వలపై మోటార్లు ఎక్కువగా ఉన్నాయి. వీటివల్ల ఆయకట్టుకు నీరందడం లేదు. వీటి నియంత్రణకు చర్యలు చేపట్టాలి. కాల్వ పక్క రైతులు కాకుండా 25, 30కిలోమీటర్ల వరకు పైప్‌లైన్లు వేసి నీరు తోడుతున్నారు. దాంతో చివరి రైతులకు నీరందడం లేదు.
- వేముల వీరేశం, నకిరేకల్ ఎమ్మెల్యే

### ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో ఇచ్చే ధరలు సవరించాలి



నక్కలగండి రిజర్వాయర్‌లో ఇళ్లు కోల్పోయే నిర్వాసితులకు మహబూబ్‌నగర్ ప్రాంతం వారికి ఒక ధర, నల్లగొండ ప్రాంతం వారికి ఒక ధర ఇచ్చారు. దీన్ని సవరించి అందరికీ ప్రస్తుత ధరల కనుగుణంగా ప్యాకేజీ నిర్ధారించాలి. పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపులో కోల్పోయేవారికి వలసవెళ్లిన కుటుంబాలకు ఇళ్ల సదు పాయాలు కల్పించాలి. అలాగే నిర్వాసితుల ఎంపిక కోసం రీసర్వే జరిపి ప్రస్తుతం 18 ఏండ్లు నిండినవారికి ప్యాకేజీ ఇవ్వాలి. కిష్టరాంపల్లిలో ఈదులగండి నిర్వాసితులను మానవతాదృక్పథంతో ఆదుకోవాలి.
- నేనావత్ బాలూనాయక్, ఎమ్మెల్యే, దేవరకొండ

### అసిఫ్‌నెహర్‌కాల్వకు రూ.1.30కోట్ల నిధులతో పనులు చేశాం



మా నియోజకవర్గంలోని అసిఫ్‌నెహర్ కాల్వకు ఈయేడాది రూ.1.30కోట్ల నిధులిచ్చారు. వీటితో కాల్వను బాగుచేసి 20 చెరువులు నింపాం. పంటలు పండాయి. ఈ నిధులిచ్చినందుకు ఉపముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు. నిజాం కాలం నుంచి దీన్ని ఎవరూ పట్టించుకోలేదు. దీన్ని లైనింగ్ చేసి బాగుచేసేందుకు రూ.13 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు పంపారు. వాటినా ఆమోదించాలి
- మందుల సామేల్, తుంగతుర్తి ఎమ్మెల్యే

### మంత్రుల బృందానికి ఘనస్వాగతం


**దేవరకొండ, సెప్టెంబరు 20:** శ్రీశైలం సొరంగమార్గం టన్నెల్-1 పరిశీలన, ఉమ్మడి జిల్లాల ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించడానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, అచ్చంపేట, దేవరకొండ ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, నేనావత్ బాలూనాయక్, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ శరత్ చంద్రపవార్ తదితరులు ఉన్నారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.25 గంటలకు హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లారు. ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆధ్వర్యంలో దేవరకొండ, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.

## డిండి ఎత్తిపోతల డీపీఆర్‌ను ఆమోదించాలి



మంత్రులకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం, సీపీఐ నాయకులు జూలకంటి రంగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నెల్లికంటి సత్యం, పల్లా వెంకట్‌రెడ్డి

**దేవరకొండ, సెప్టెంబరు 20:** డిండి ఎత్తిపోతల డీపీఆర్‌ను ఆమోదించి నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తిచేసి సాగునీరు అందించాలని సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో వేర్వేరుగా మంత్రుల బృందానికి వినతిపత్రం అందజేశారు. కరువు పీడిత జిల్లాకు సాగు, తాగునీరు అందించే శ్రీశైలం సొరంగ మార్గం, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి నిర్ణీతకాలంలో పూర్తి చేయాలని వారు కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, నాయకులు నెల్లికంటి సత్యం, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, బండ శ్రీశైలం రత్నాకర్‌రావు, పల్లా దేవేందర్‌రెడ్డి ఉన్నారు.



కలెక్టర్ నారాయణరెడ్డితో గత కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్




మంత్రి ఉత్తమ్‌తో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాటామంతి




సమీక్షకు హాజరైన వివిధశాఖల అధికారులు



సొరంగంలోకి వాహనంలో వెళ్తున్న మంత్రుల బృందం

## సాగర్ నీటి మట్టం 589.80 అడుగులు

**నాగార్జునసాగర్/మేళ్లచెర్వు, సెప్టెంబరు 20:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం శుక్రవారం సాయంత్రానికి 589.80 అడుగులుగా ఉంది. ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి 37,116 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతుంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు(312.0450టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 589.80అడుగులు (311.4474టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 10,425 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వ ద్వారా 5,582 క్యూసెక్కుల నీటిని, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 12,708 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కుల నీటిని, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని, విడుదల చేస్తున్నారు. సాగర్‌నుంచి మొత్తం 31,115 నీరు విడుదలవుతుండగా ఎగువనుంచి 37,116 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతుంది.

### నిండుకుండలా పులిచింతల ప్రాజెక్టు

పులిచింతల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు (45.77 టీఎంసీలు) కాగా, శుక్రవారం సాయంత్రానికి 174.93 అడుగులు (45.66 టీఎంసీలుగా) నమోదు కాగా, ప్రాజెక్టుకు ఎగువ నుంచి 28,839 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదైంది. గురువారం ప్రాజెక్టు గేట్లను మూసివేసిన అధికారులు వరద ప్రవాహం మరోసారి పెరగటంతో శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రాజెక్టు ఒక గేటు ఎత్తి 17,645 క్యూసెక్కులను, తెలంగాణ జల విద్యుత్ కేంద్రం ద్వారా 16వేల క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ, నాలుగు యూనిట్ల ద్వారా 107మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా మొత్తం ప్రాజెక్టు అవుట్‌ఫ్లో 33,645 క్యూసెక్కులుగా నమోదైంది.

## పీసీసీ లీగల్, హ్యూమన్‌రైట్స్, ఆర్టీఐ సెల్ కన్వీనర్‌గా అనీఫ్ పాషా



**నల్లగొండ/మిర్యాలగూడ సెప్టెంబరు 20 :** పీసీసీ లీగల్, హ్యూమన్‌రైట్స్, ఆర్టీఐ సెల్ కన్వీనర్‌గా మిర్యాలగూడ మండలం ఆలగడపకు చెందిన హైకోర్టు న్యాయవాది షేక్ అనీఫ్ పాషా నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు అందించారు. ఈ విభాగాన్ని బలోపేతం చేయడంతో పాటు, ఈవిభాగం ద్వారా సంబంధిత బాధితులకు అండగా నిలిచేందుకు అనీఫ్ పాషా కృషి చేయాలని అశోక్‌గౌడ్ సూచించారు. తనపై న మ్మకంతోబాధ్యతలు అప్పగించిన అశోక్‌గౌడ్‌కు అనీఫ్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.

## భారీగా నల్లబెల్లం, పటిక స్వాధీనం



పట్టుబడిన నల్లబెల్లంతో ఎక్సైజ్ పోలీసులు

**పెద్ద అడిశర్లపల్లి, సెప్టెంబరు 20 :** జిల్లాలో అక్రమంగా రవాణా చేస్తున్న, నిల్వ చేసిన రూ.15 లక్షల విలువైన నల్ల బెల్లం, పటికను పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్, దేవరకొండ ఎక్సైజ్ బృందం గురువారం సాయంత్రం పెద్దవూర మండలం పర్వేదుల వద్ద వాహనాలు చేస్తుండగా పీఏపల్లి మండలానికి చెందిన మెగావత్ కిషన్ అశోక్‌లేలాండ్ వాహనంలో 70 బ్యాగుల్లో 30 కిలోల చొప్పున 2,100 కిలోల నల్లబెల్లం తరలిస్తూ పట్టుబడ్డాడు. అతడిని విచారించగా పీఏపల్లి మండలంలో అంగడిపేట- రోళ్లకల్ గ్రామాల మధ్య డంపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అక్కడికి వెళ్లిన బృందానికి బొలెరోలో 30 బస్తాల నల్లబెల్లం, 200 కిలోల పటిక, 20 లీటర్ల సారా లభ్యమయ్యాయి. దాడుల్లో ఎక్సైజ్ సీఐ ఎస్. శ్రీనివాస్, ఎస్ఐలు నర్సింహ, మల్లేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

### బోరు మోటార్ల కేబుల్ అపహరణ

**భువనగిరి రూరల్, సెప్టెంబరు 20 :** మండలంలోని అనాజీపురంలో గురువారం రాత్రి ఐదుగురు రైతులకు సంబంధించి బావుల వద్ద బోరు మోటార్ల కేబుల్ గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన రైతులు ఎదునూరి వెంకటేశ్,సీలం రమేశ్, మైలారం అంజయ్య, ఇస్తారి, మొగిలిపాక స్వామికి సంబంధించి దాదాపు రూ.2లక్షల విలువైన కేబుల్‌ను అపహరించుకుపోయారు. ఈ విషయమై రూరల్‌ఎస్ఐ సంతోష్‌కుమార్‌ను సంప్రదించగా ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

### చౌటుప్పల్‌లో చైన్ స్నాచింగ్

**చౌటుప్పల్ రూరల్, సెప్టెంబరు 20 :** చౌటుప్పల్ రామ్‌నగర్‌లో ఫైర్‌స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డారు. సీఐ మన్మథరావు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడకు చెందిన తేజావత్ కల్యాణ్ చౌటుప్పల్‌లోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. గురువారం సాయంత్రం స్నేహితురాలితో మాట్లాడుతుండగా ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి ఇద్దరిని బెదిరించి 16 గ్రామాల బంగారు చైన్‌ను ఎత్తుకెళ్లారు. కల్యాణ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఐపీఎస్ యాప్ పేరుతో సామాన్యులకు ఎర

- మిర్యాలగూడలో 300 మంది బాధితులు
- వారం రోజులుగా ఓపెన్‌కాని యాప్
- మోసం చేశారంటూ కార్యాలయం ఎదుట సభ్యుల నిరసన



కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు

**మిర్యాలగూడ, సెప్టెంబరు 20 :** ఐపీఎస్ యాప్ పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాధితులు శుక్రవారం స్థానిక మైత్రీ ట్రావెల్స్‌కు చెందిన కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మైత్రీ ట్రావెల్స్‌కు చెందిన శ్రీరాములు, రఘురాములు, పాల్ రోజువారీగా డబ్బులు సంపాదించవచ్చునని నమ్మ బలికి మాతో డబ్బులు కట్టించుకుని యాప్ ఓపెన్ కాకుండా చేశారన్నారు. ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.18వేలు వసూలు చేసి ఆన్‌లైన్ యాప్(ఐపీఎస్)లో రిజిస్ట్రేషన్ చేశారన్నారు. తమతో పాటు మరికొందరిని యాప్‌లో చేర్పించినట్లు తెలిపారు. ఇదేంటని వారిని నిలదీస్తే పొంతనలేని సమాధానాలతో చెబుతున్నారని, నిర్వాహకులపై చర్యలు తీసుకుని డిపాజిట్ డబ్బులు ఇప్పించాలని పోలీసులకు ఫిర్యాదుచేశారు. బాధితులు మహ్మద్ అక్రం, లలిత, కే వరలక్ష్మి పాల్గొన్నారు.

### యాప్ నిర్వాహణ ఇలా..

ఒక్కో సభ్యుడు పీ-1 కేటగిరిలో రూ.2100 ఐపీఎస్ యాప్‌లో డిపాజిట్ చేస్తే రోజుకు ఒక సభ్యుడికి వాట్సప్ ద్వారా 5 టాస్కులు(రీల్స్) పంపుతారు. వాటికి లైక్ కొట్టడం ద్వారా ఒక్కో టాస్క్‌కు రూ.15 చొప్పున రూ.75 వ్యాలెట్‌లో జమైనట్లు చూపుతారు. పీ-2 కేటగిరీలో రూ.5,500 డిపాజిట్ చేస్తే రోజు 10 టాస్కులు పంపి టాస్క్‌కు రూ.20 చొప్పున రూ.200 వ్యాలెట్‌లో జమైనట్లు మెసేజ్ వస్తుంది. ఇలా పీ-3 స్టేజిలో రూ.18,300 డిపాజిట్ రూ.44 చొప్పున 15 టాస్క్‌లకు రోజుకు 660, పీ-4 స్టేజికి 55,500 డిపాజిట్ రూ.66 చొప్పున 30 టాస్కులు రూ.1,980 ఇలా డిపాజిట్ పెంచుతూ పీ-9 స్టేజీలో ఒక్కొక్కరి నుంచి రూ.2.50 లక్షల డిపాజిట్ చెల్లించి మరో ముగ్గురిని చేర్పిస్తే పర్మనెంట్ ఎంప్లాయ్‌గా తీసుకుంటామని స్థానిక మార్కెటింగ్ సూపర్‌వైజర్ సముద్రాల శ్రీరాములు, ఆర్‌ఆర్‌ఆర్ విజయనగరం రాజు, మరో ఆర్గనైజర్ సుజాత చెప్పారని, యాప్ ద్వారా డిపాజిట్లు చెల్లించి సభ్యులను చేర్పించి మోసపోయామని బాధితులు వాపోయారు.

### ఐదు రోజుల తరువాతే డ్రా

ఐపీఎస్ యాప్ ద్వారా రోజువారీగా సంపాదించిన డబ్బును రోజువారిగా కాకుండా ఏడు రోజుల తరువాతే డ్రా చేసుకోవాలనే నిబంధన విధించినట్లు బాధితులు పేర్కొన్నారు. ఆరు రోజు డ్రా కోసం వెళ్లక ముందే సర్వర్ డౌన్ ఉందని, సాఫ్ట్‌వేర్‌లో సమస్య తలెత్తిందని, యాప్ ద్వారా మరో రెండు 2,3 రోజుల తరువాత డ్రా చేసుకోవచ్చునని చెప్పారని ఆరోపించారు. వ్యాలెట్‌లో జమైయిన డబ్బులను తిరిగి కంపెనీ డిపాజిట్‌గా చెల్లిస్తే పైస్టేజీకి వెళ్తారని రోజు వారిగా మరింత అదనంగా సంపాదించవచ్చునని నమ్మబలికి వచ్చిన డబ్బులను తిరిగి ఐపీఎస్‌లోనే జమచేసే విధంగా ఒత్తిడి తెచ్చారని బాధితులు పేర్కొన్నారు. రెండు నెలల నుంచి ఒక్క రూపాయికూడా డ్రా చేసుకోలేదని తెలిపారు. యాప్ ద్వారా మిర్యాలగూడలోనే సుమారు 300 మంది వరకు మోసపోయినట్లు సమాచారం.

**ఆరుగురిని సభ్యులుగా చేర్పించా**

జూలైలో ఐపీఎస్ యాప్‌లో రూ.2100 డిపాజిట్ చెల్లించి సభ్యుడిగా చేరా. మరో ఆరుగురిని చేర్పిస్తే స్టేజీ 2కి ప్రమోట్ చేస్తామన్నారు. మా కుటుంబ సభ్యుల పేరుతో ఒక్కొక్కరి వద్ద రూ.2,100 చొప్పున రూ.12,600 చెల్లించి యాప్ సభ్యులుగా చేర్పించా. నన్ను పీ-2 స్టేజీకి ప్రమోట్ చేశారు. మరో ముగ్గురు వ్యక్తుల వద్ద రూ.5,500 డిపాజిట్లు కట్టించా. నాకు డబ్బులు రెండింతలు అయినట్లు వ్యాలెట్‌లో చూపారు. కానీ ఒక్క రూపాయి కూడా డ్రా చేసుకోలేకపోయా.
- మహ్మద్ అక్రం, ఎలక్ట్రీషియన్, హౌసింగ్‌బోర్డు

## కెమికల్ ఇంజనీరింగ్‌లో మిర్యాలగూడ విద్యార్థినికి జాతీయఅవార్డు

**మిర్యాలగూడ అర్బన్, సెప్టెంబరు 20 :** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్ పరిశోధనలో పట్టణానికి చెందిన చిలుకూరి హరిచందన జాతీయస్థాయి అవార్డు లభించింది. ఓయూలో బీటెక్ చదువుతున్న హరిచందన కెమికల్ ఇంజనీరింగ్‌లో 'మైక్రో ఛానెల్స్ మ్యాజిక్ అడ్వాన్సింగ్ లిక్విడ్ ఎక్స్‌ట్రాక్షన్ త్రూ ప్రాసెస్ ఇంటెన్సిఫికేషన్' అనే అంశంపై పరిశోధన చేసి తయారు చేసిన అంబుజాన్ బెస్ట్‌డిజైన్ ప్రాజెక్టు రిపోర్టు జాతీయస్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన 20వ జాతీయస్థాయి కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల పరిశోధన పోటీల్లో మూడోస్థానంలో నిలిచిన హరిచందనకు ఉత్తరప్రదేశ్ మంత్రి ఏకే శర్మ ప్రశంసాపత్రం రూ. 7వేల చెక్‌ను అందజేశారు. హరిచందనను ప్రిన్సిపాల్ చింత సాయిలు, ప్రొఫెసర్లు రమేశ్‌కుమార్, శ్రీనునాయక్, బసవరావు అభినందించారు.

### కుక్కకు అరుదైన శస్త్ర చికిత్స

**కోదాడ రూరల్, సెప్టెంబర్ 20 :** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని జూలూరు కృష్ణ పెంపుడు కుక్క పొదుగుకి కణతులై రోజురోజుకూ పెరిగి పొదుగు అంతటా వ్యాపించింది. ఒక వైపు కణితి పగిలి రక్తం కారుతూ నొప్పులతో విపరీతంగా బాధపడుతున్నట్లు పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య తెలిపారు. ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకురాగా శస్త్ర చికిత్సలో నిపుణులైన అసిస్టెంట్ డైరెక్టర్ రూపకుమార్‌ని పిలిపించి మూడు కణతులను తొలగించినట్లు ఏడీ తెలిపారు.

### బెల్ట్‌షాపు నిర్వాహకుడిపై కేసు

**మునుగోడురూరల్, సెప్టెంబరు 20:** చల్మెడ గ్రామానికి చెందిన బాతరాజు నర్సింహ వద్ద మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే మద్యం విక్రయించిన నారాయణపురం సరళ మైసమ్మ వైన్స్‌పై కేసు నమోదు చేశామన్నారు.

# వైద్యం అందక బాలింత మృతి

- ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన
- రాజీ కుదిర్చిన పెద్దమనుషులు



రాస్తారోకో చేస్తున్న బాలింత బంధువులు, కుటుంబ సభ్యులు (ఇన్‌సెట్లో)మౌనిక (ఫైల్)

**మిర్యాలగూడ అర్బన్, సెప్టెంబరు 20:** ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో సకాలంలో వైద్యం అందక బాలింత మృతి చెందింది. దాంతో బాలింత కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. శుక్ర వారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం లో ఈ సంఘటన జరిగింది. మృతురాలి బంధువులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం ట్యాంక్‌తండాకు చెందిన ధనావత్ మౌనిక(28) తొమ్మిది నెలల గర్భవతి కావడంతో ప్రసవం నిమిత్తం భర్త బీకూతో కలిసి ఈ నెల 14న ఓ ప్రైవేటు ఆస్పత్రి కి వచ్చింది. పరీక్షించిన గైనిక్ డాక్టర్ రక్తపోటు అధికంగా ఉందని, రెండురోజులు తమ పర్యవేక్షణలో ఉంచాలని చెప్పి ఐపీ వార్డులో చేర్చుకున్నారు. చికిత్స అందిస్తున్న క్రమం లో ఈ నెల 15న మౌనికకు రక్తపోటు(బీపీ) అదుపులోకి రావడంతో శస్త్రచికిత్స చేసి శిశువుకు పురుడుపోశారు. అయితే ఈ నెల 17వ తేదీ అర్ధ రాత్రి మౌనికకు బీపీ అధికమై మూర్ఛ వచ్చిందని బంధువులు తెలిపారు. ఆ సమయం లో ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో లేక పోవడంతో సమీపంలోని మరో ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. రెండురోజుల పాటు అక్కడ చికిత్సపొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. మూర్ఛ వచ్చిన సమయంలో డాక్టర్ అందుబాటులో ఉండి చికిత్స అందిస్తే తన భార్య బతికి ఉండేదని భర్త బీకూ ఆవేదన వ్యక్తంచేశాడు. శస్త్రచికిత్స చేసి పురుడు పోసిన వైద్యురాలి నిర్లక్ష్యంతోనే బాలింత మృతి చెందిందని ఆరోపిస్తూ బంధువులు, కుటుంబసభ్యులు శుక్రవారం ఉం 10.30 గంటల నుంచి ఆస్పత్రి ఎదుట రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు ఆస్పత్రి వద్దకు చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించారు. పోలీసుల విజ్ఞప్తి మేరకు 11 గంటలకు ఆందోళన విరమించారు. అనంతరం ఇరువర్గాలకు చెందిన పెద్దమనుషులు జోక్యం చేసుకొని రాజీ కుదిర్చారు. కాగా ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు వన్‌టౌన్ సుధీర్‌బాబు తెలిపారు.

# పది నిమిషాలు ఉక్కిరిబిక్కిరి

- కారులో మంటలు.. తెరుచుకోని డోర్లు
- బయటకు తీస్తుండగా స్వల్పంగా అంటుకున్న మంటలు



మంటలు ఆర్పుతున్న పోలీసులు

**మాడ్గులపల్లి, సెప్టెంబరు 20 :** షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధంకాగా అందులో చిక్కుకుని 10 నిమిషాల పాటు ఓ వ్యక్తి ఉక్కిరిబిక్కిరయ్యాడు. గమనించిన స్థానికులు కారు అద్దాలు పగులగొట్టి అతడిని కాపాడారు. శుక్రవారం సాయంత్రం నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలంలో ఈ సంఘటన జరిగింది. కారులో ఉన్నవ్యక్తి బయటకు రాలేకపోవడం, అతడిని రక్షించే క్రమంలో మంటలు తలకు అంటుకుని గాయపడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన పసుపులేటి నాగయ్య తన కారు(స్విఫ్ట్ డిజైర్)లో ఓ పనినిమిత్తం మిర్యాలగూడ నుంచి హైదరాబాద్‌కు అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై బయలుదేరాడు. ఈ క్రమంలో మార్గమధ్యలో నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం కొత్తగూడెం గ్రామశివారులోకి రా గానే ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగాయి. గమనించిన నాగయ్య కారును రోడ్డు పక్కన ఆపాడు. కారు నుంచి బయటకు వచ్చే ప్రయత్నంలో కార్ డోర్ తెరిచేందుకు యత్నించాడు. కారు డోర్లు లాక్ అయ్యాయి. అదే సమయంలో కారు ఇంజిన్‌లో నుంచి పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు కారు అద్దం పగులగొట్టి నాగయ్యను బయటకు తీసి, పోలీసులకు సమాచారం అందించారు. కారులోంచి నాగయ్య బయటకు రావడానికి సుమారు 10 నిమిషాలు పట్టింది. నాగయ్యను బయటకు తీస్తున్న క్రమంలో తలకు స్వల్పంగా మంటలు అంటుకోవడంతో గాయాలయ్యాయి. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. వెంటనే 108 వాహనంలో నాగయ్యను నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్లినట్లు సమాచారం. కాగా ఈ ప్రమాదం నుంచి నాగయ్య త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

### ఫారెస్ట్ బీట్ అధికారి సస్పెన్షన్

**దామరచర్ల, సెప్టెంబరు 20:** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి న ఫారెస్ట్ బీట్ అధికారి ముకేశ్‌ను సస్పెండ్ చేస్తూ ఆ శాఖ డిప్యూటీ కన్జర్వేటర్ రాజశేఖర్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు.

కేజేఆర్ కాలనీ ప్రాంతంలో పెద్ద ఎత్తున అటవీ భూములు ఆక్రమణకు గురైనప్పటికీ ఉన్న తాధికారులకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించ డంతో సస్పెండ్ చేసినట్లు తెలిసింది

## ప్రధాన శాఖల్లో రెగ్యులర్ అధికారులేరీ?

### కొనసాగుతున్న ఇన్‌చార్జిల పాలన




దేవరకొండలోని ప్రాంతీయ ఆసుపత్రి

**దేవరకొండ, సెప్టెంబరు 20 :** దేవరకొండ డివిజన్ కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇన్‌చార్జిల పాలన కొనసాగుతోంది. ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్, ఎంపీడీవో, అటవీ శాఖల అధికారులు బదిలీపై వెళ్లగా వారి స్థానాల్లో ప్రస్తుతం ఇన్‌చార్జిల పాలన కొనసాగుతోంది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములునాయక్ నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీపై వెళ్లారు. రెండు నెలలుగా ఆ పోస్టు ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఇన్‌చార్జిగా సీనియర్ డాక్టర్ మంగ్తానాయక్ కొనసాగుతున్నారు. ప్రస్తుతం సీజన్ వ్యాధులు ప్రబలి ఆసుపత్రికి రోగుల సంఖ్య విపరీతంగా పెరిగింది. డాక్టర్ పోస్టులు కూడా ఖాళీగా ఉండడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు రెగ్యులర్ సూపరింటెండెంట్ లేకపోవడంతో పాలన అస్తవ్యస్తంగా తయారైంది. అదేవిధంగా ఎంపీడీవో సుదర్శన్‌రెడ్డి రెండు నెలల కిందట బదిలీ అయ్యారు. ఎంపీవో నీలిమా ఇన్‌చార్జి ఎంపీడీవోగా అదనపుబాధ్యతలు చేపట్టారు. తన విధులతో పాటు అదనపు బాధ్యతలు ఇన్‌చార్జి బాధ్యతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవరకొండ మండల అటవీశాఖ అధికారి సాయిప్రకాష్ రెండు నెలల క్రితం హయత్‌నగర్‌కు బదిలీఅయ్యారు. ప్రస్తుతం ఇన్‌చార్జిగా డీఆర్‌వో శ్రీదేవి కొనసాగుతోంది. అటవీభూముల సంరక్షణ, వన్యప్రాణులు, అటవీ సంపదను సంరక్షించాల్సి ఉంది. ప్రధానశాఖలలో రెగ్యులర్ అధికారులు లేకపోవడంతో పనులు సక్రమంగా కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. రెగ్యులర్ అధికారులను నియమించి సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గ్రంథాలయం నిర్మాణం పూర్తయ్యేనా?





స్లాబ్ వరకు పనులు పూర్తయి నిలిచిన గ్రంథాలయ భవనం, అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయం

**చందంపేట, సెప్టెంబరు 20 :** మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న గ్రంథాలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. 15ఏళ్ల కిందట మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటుచేసినా నేటికీ సొంత భవనం లేకుండాపోయింది. దీంతో గ్రంథాలయ నిర్వాహణ సమస్యగా మారింది. ప్రైవేట్ భవనాలలో తాత్కాలికంగా ఏర్పాటుచేసినా అక్కడా సరైన వసతులు, ఫర్నీచర్, ఫ్యాన్లు, కుర్చీలు అందుబాటులో లేవు. గత ఏడాది బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ రూ.10లక్షలతో గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. నిధులు సరిపోవడంలేదని స్లాబ్ వరకు వేసి కాంట్రాక్టర్ పనులు నిలిపేశాడు. ప్రస్తుత ఎమ్మెల్యే బాలునాయక్ నిధులు కేటాయించి గ్రంథాలయ నిర్మాణాన్ని పూర్తిచేసి మౌలిక వసతులు కల్పించి పాఠకులకు, నిరుద్యోగులకు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

**చింతపల్లి, సెప్టెంబరు 20 :** మండలంలోని గొడుకొండ్ల గ్రామానికి వెళ్లే దారిలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. గ్రామానికి చెందిన ఎంతోమంది నిత్యం ఈ రహదారి గుండా వెళ్తుంటారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సరఫరాను నియంత్రించే ఇనుప కడ్డీ ప్రమాదకరంగా మారింది. నియంత్రిక చుట్టు ఎలాంటి రక్షణ గోడ ఏర్పాటు చేయలేదు. దీంతోపాటు పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. మేతకోసం వెళ్లి మూగ జీవాలు కూడా మృత్యువాత పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ గోడ ఏర్పాటుచేసి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై ఏఈ మురళీని వివరణ కోరగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పరిశీలించి రక్షణగోడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.



గొడుకొండ్లకు వెళ్లే దారిలో పిచ్చిమొక్కల మధ్య ట్రాన్స్‌ఫార్మర్

## రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు హర్షనీయం



ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్థులు

**మునుగోడు రూరల్, సెప్టెంబరు 20 :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బీటీ రహదారులు మంజూరు చేయడం హర్షనీయమని ఊకొండి గ్రామస్థులు అన్నారు. శుక్రవారం ఊకొండి నుంచి తాళ్లవెల్లెంల రోడ్డు వరకు బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. రోడ్డు పనులు ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడుంపల్లి యాదగిరి, మాజీ ఎంపీపీ మేడి నాగలక్ష్మి, యాదగిరి, మాజీ సర్పంచ్ నిమ్మల స్వామి, మాజీ ఉపసర్పంచ్ ఎర్రమాద వెంకన్న, మాదగోని దేవలోకం, బీమగోని స్వామి, మాదగోని రుషిగౌడ్, బీమగాని ముత్యాలు, బోయపల్లి యాదయ్య, బోయపల్లి వెంకన్న పాల్గొన్నారు. అదేవిధంగా జమస్తాన్‌పల్లి అడ్డరోడ్డు నుంచి గుండ్లోరిగూడెం వరకు రూ.1.15 కోట్లతో బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఈర్ల సత్తయ్య, జంగిలి నాగరాజు, బొల్లం మహేష్, వర్రె సింహాద్రి, గడగోటి నవీన్, సాగర్ల వెంకన్న, బొల్లం నగేష్, బొల్లం శ్రీశైలం, పల్లెబోయిన యాదయ్య పాల్గొన్నారు.

## కులాల వారీగా రిజర్వేషన్ల తర్వాతే ఎన్నికలు జరపాలి




ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీసీ సంక్షేమసంఘం నాయకులు

**దేవరకొండ, సెప్టెంబరు 20 :** బీసీ కులగణన సమగ్రంగా చేసి జనాభా ప్రకారం 42శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ అనంతరం, ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేసి, మాట్లాడారు. గత మూడేళ్ల నుంచి విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. బీసీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చొల్లేటి భాస్కరచారి, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఏకుల రాజారావు, అంకం చంద్రమౌళి, బ్రహ్మచారి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ నిధులను సద్వినియోగం చేసుకోవాలి



శిక్షణా కేంద్రంలో మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు

**నల్లగొండ టౌన్, సెప్టెంబరు 20 :** పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఆదాయ వనరులను సంపాదించుకోవాలని ఆపిట్కో సెంటర్ కోఆర్డినేటర్ దాసరి శేషు, బ్యాంక్ మేనేజర్లు అన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ ప్రాజెక్టు ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని గొల్లగూడ శిక్షణా కేంద్రంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు, బ్యాంకు చెక్కులను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో మార్పు రావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ వీడియో కాల్ ద్వారా లబ్ధిదారులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం బ్యాంక్ మేనేజర్లు మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ నిధులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 రకాల కులవృత్తులకు, తమ కేంద్రంలో ఐదు రోజుల పాటు శిక్షణ ఇస్తూ, ప్రతి రోజూ రూ.500 ఇస్తున్నామన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. కొత్తగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో శిక్షణ అధికారి రాకేష్, ఎల్‌డీఎం తుడి శ్రమిక్, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ వంశీ, యూనియన్ బ్యాంక్ అధికారి రితీష్, సిబ్బంది క్రాంతికుమార్, వెంకన్న యాదవ్, కృష్ణవేణి, మేడి యాదయ్య, శ్రీకాంత్, ప్రేమలత, వెంకన్న పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలోనే క్రీడా నైపుణ్యాన్ని గుర్తించాలి





మిర్యాలగూడలో స్కూల్ గేమ్స్ విజేతలతో ఉపాధ్యాయులు, వేములపల్లిలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ విజయ్‌కుమార్

**వేములపల్లి, సెప్టెంబరు 20:** విద్యార్థుల్లోని క్రీడా నైపుణ్యాన్ని పాఠశాల స్థాయిలో గుర్తించి ప్రోత్సహిస్తే ఉత్తమ క్రీడాకారులుగా తయారవుతారని ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలను ఎంఈవో బాలాజీనాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించి, మాట్లాడారు. కాగా మండలంలోని పలుపాఠశాలలకు చెందిన విద్యార్థులు అండర్-14, అండర్-17 కబడ్డీ, ఖోఖో పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబర్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు లక్ష్మణ్‌నాయక్, రమేష్, సత్యనారాయణ, సుజాత, వసంత, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, పీడీలు దేవేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కాంతారెడ్డి పాల్గొన్నారు.

**మాడ్గులపల్లి:** మండలకేంద్రంలో జూనియర్ మండల స్థాయి క్రీడలను ఎస్ఐ శోభన్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాపోటీలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బాలాజీనాయక్, నోడల్‌అధికారి వెంకటమ్మ, రవీందర్, యుగేందర్‌రెడ్డి, గురువయ్య పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎంఈవో బాలాజీనాయక్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పట్టణ ప్రముఖుడు గుడిపాటి నవీన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ధర్మానాయక్, స్థానిక కౌన్సిలర్ రవినాయక్, వేణుగోపాలరెడ్డి, వెంకటరత్నం, శోభారాణి, శ్రీనివాసాచారి, శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకటయ్య, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు తీసిన ఓవర్ టేక్



లక్ష్మయ్య(ఫైల్)

**పెద్దవూర, సెప్టెంబరు 20 :** లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో కారును ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మమండలంలోని లింగంపల్లి వద్ద శుక్రవారం జరిగింది. ఎస్ఐ వీరబాబు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తుంగ తుర్తి గ్రామానికి చెందిన జానపాటి లక్ష్మయ్య(42) హాలియాలోని ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. స్వగ్రామం తుంగతుర్తి నుంచి తన బైక్‌పై హాలియా వైపు వెళ్తున్నాడు. కోదాడ-జడ్చర్ల రహదారిపై లింగంపల్లి గ్రామం వద్దకు రాగానే ముందుగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టాడు. దీంతో లక్ష్మయ్య తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన్ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌నిమ్స్ ఆస్పత్రికి కుటుంబసభ్యులు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. లక్ష్మయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారు సైతం స్వల్పంగా గాయపడ్డారు. భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.

## భూమి పట్టా కోసం కుటుంబ పెద్ద హత్య



హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ కొండల్‌రెడ్డి

**కేతేపల్లి, సెప్టెంబరు 20 :** ఆస్తిపై కన్నేసిన తల్లీ, కుమారుడు కలిసి ఇంటి పెద్దను హత్య చేశారని శాలిగౌరారం సీఐ కే కొండల్ రెడ్డి తెలిపారు. ఈ నెల 17న మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో పిట్టల సైదులు హత్యకు సంబంధించిన వివరాలను శుక్రవారం సీఐ వివరించారు. చెరుకుపల్లి గ్రామానికి చెందిన పిట్టల సైదులు(50)కు భార్య ప్రమీల, కుమారుడు నవీన్, కుమార్తె ఉన్నారు. కుమార్తెకు అదే గ్రామానికి చెందిన యువకుడితో రెండేళ్ల కిందట వివాహమైంది. కుమారుడు నవీన్ అవివాహితుడు. సైదులుకు ఉన్న మూడు ఎకరాల భూమిని కుమారుడు నవీన్ పేరిట పట్టా చేయాలంటూ భార్య ప్రమీల, కుమారుడు నవీన్ కొంతకాలంగా సైదులుతో గొడవపడుతున్నారు. ఈ క్రమంలో గత మంగళవారం ఇదే విషయమై మరోసారి గొడవపడ్డారు. మాటామాటి పెరిగి ఆవేశంలో నవీన్ తన తల్లి ప్రమీలతో కలిసి తండ్రిపై రోకలిబండతో దాడి చేసి చేశారు. సైదులు తలకు బలంగా గాయమై అక్కడికక్కడే చనిపోయాడు. గమనించిన ప్రమీల, నవీన్‌లు ఇంటి నుంచి పరారయ్యారు. అయితే నిందితులు ఇరువురు శుక్రవారం మండలంలోని కొండకిందిగూడెం పరిసరాల్లో ఉన్నట్లు సమాచారం అందిందని సీఐ తెలిపారు. శివాలయం పరిసరాల్లో ఉన్న నవీన్, ప్రమీలను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

### అక్టోబరు 1 వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు

**హాలియా, సెప్టెంబరు 20:** వివిధ కారణాలతో చదువు మధ్యలో మానేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అక్టోబరు 1వ తేదీ వరకు అడ్మిషన్లు పొందే అవకాశం ఉందని హాలియా కేంద్రం కోఆర్డినేటర్ గుండా కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీస్, తెలుగు మీడియంలో అవకాశం ఉందని, ఇతర వివరాలకు 9010750686 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

### ఫ్యాకల్టీ నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

**డిండి, సెప్టెంబరు 20 :** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీటీ, టీజీటీ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23వరకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పీజీటీ తెలుగు, పీజీటీ ఆంగ్ల, పీజీటీ గణితం, పీజీటీ అర్థశాస్త్రం, పీజీటీ కామర్స్ టీజీటీ ఆంగ్లం పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. వివరాలు కోసం పాఠశాలను సందర్శించాలన్నారు.

### పీఆర్‌టీయూ(టీ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మణిరాజు



**నార్కట్‌పల్లి, సెప్టెంబరు 20:** పీఆర్‌టీయూ(తెలంగాణ) నల్లగొండ జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడిగా మండలంలోని ఏపీలింగోటం గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఆదిమళ్ల మణిరాజు నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాలి హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డిలకు మణిరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## దేవరకొండ బ్రాహ్మణభవన్ నిర్మాణానికి కృషి : ఎమ్మెల్యే



బ్రాహ్మణసంఘం నియోజకవర్గ అధ్యక్షుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

**దేవరకొండ, సెప్టెంబరు 20:** దేవరకొండ బ్రాహ్మణ భవన నిర్మాణానికి నిధులు కేటాయించి, పూర్తిచేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ క్యాంప్ కార్యాలయంలో బ్రాహ్మణసంఘం దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు రవిప్రకాష్‌కు ఆస్ట్రో పురోహిత్ అవార్డును అందజేసి, సన్మానించి, మాట్లాడారు. బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బ్రాహ్మణులందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ గృహాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నియోజకవర్గ కన్వీనర్ కుర్మేటి వంశీకృష్ణ, గౌరవ అధ్యక్షుడు సురభి కృష్ణమూర్తిశర్మ, ప్రధానకార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌శర్మ, సహాయకార్యదర్శి గంప శశికుమార్‌శర్మ, సత్యనారాయణశర్మ, వైద్యుల కృష్ణమూర్తి శర్మ, ప్రభాకర్‌శర్మ, నరహరిరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వంతో దేశ భవిష్యత్‌కు నాంది



నల్లగొండలో బీజేపీ సభ్యత్వాన్ని అందజేస్తున్న ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

**రామగిరి, సెప్టెంబరు 20 :** ప్రతి ఒక్క హిందువూ బీజేపీ సభ్యత్వాన్ని తీసుకొని దేశ భవిష్యత్‌కు నాంది పలకాలని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి కోరారు. బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఎన్జీ మార్కెట్‌లో పలువురికి బీజేపీ సభ్యత్వాన్ని అందజేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే యువతకు, నిరుద్యోగులకు, రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు పోతేపాక సాంబయ్య, పట్టణ కన్వీనర్ మిర్యాల వెంకటేశం ఉన్నారు.

**నల్లగొండ రూరల్:** బూత్‌స్థాయిలో సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సింగ్‌బట్ల గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం పలువురికి సభ్యత్వం కార్డులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతెపాక సాంబయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు బోగిరి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## స్పేస్ ఇంజనీరింగ్‌పై దృష్టి సారించాలి



వనిపాకలలో రఘువర్మను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**చిట్యాలరూరల్, సెప్టెంబరు 20 :** స్పేస్ ఇంజనీరింగ్‌పై విద్యార్థులు దృష్టిని సారించాలని, ఆ దిశగా ఉన్నత విద్యనభ్యసిస్తే ఎన్నో అవకాశాలు లభిస్తాయని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ రిటైర్డ్ జూనియర్ ఇంజనీర్, డాక్టర్ తెలగమల్ల రఘువర్మ అన్నారు. మండలంలోని వనిపాకల జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు శుక్రవారం స్పేస్ టెక్నాలజీపై అవగాహన కల్పించారు. అంతరిక్షంలోకి ఉపగ్రహాలను రాకెట్లు ఎలా తీసుకెళ్తాయో స్మార్ట్‌బోర్డ్ ద్వారా వివరించారు. స్పేస్ ఇంజనీరింగ్‌పై ఆసక్తి పెంచే, ఏరోనాటికల్ రిమోట్ సెన్సింగ్ విభాగాల గురించి విద్యార్థులకు వివరించారు. గణిత ఫార్ములాలు, అక్షాంశాలు, రేఖాంశాలను ఉపయోగించి రాకెట్లను అంతరిక్షానికి పంపిస్తారన్నారు. అనంతరం రఘువర్మను ఉపాధ్యాయులు సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాణాల శ్రీనయాచారి, ఉపాధ్యాయులు దంతూరి సైదులుగౌడ్, గంపల రవీందర్‌రెడ్డి, చొల్లేటి నర్సింహాచారి, నజీరున్నీసా బేగం, కవిత, విజయ, మహేందర్‌రెడి పాల్గొన్నారు.


# CLASSIFIEDS

### WANTED

★ రాఘవ ఆటో ఫైనాన్స్ నందు సూర్యాపేట, మిర్యాలగూడెం, మల్లేపల్లి నందు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. నల్లగొండ నందు స్టాఫ్ కావలెను. raghavaautofinancenlgnd@gmail.com వివరాలకు సంప్రః 7680880225

AJY_

### ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

★ వల్లకొండ వెంకన్న, తండ్రి లింగయ్య, గ్రా. మెంపటి, మం. తుంగతుర్తి, సూర్యాపేట జిల్లాకు సంబంధించిన ఒరిజినల్ మరియు లింక్ డాక్యుమెంట్స్ (నెం. 11463/2018) తేది : 25.07.2024 రోజున మెంపటి నుండి తుంగతుర్తికి బస్సులో వెళ్తుండగా పోయినవి. దొరికినవారు సంప్రః సెల్ 9989511874

AJY_

### DISTANCE EDUCATION

★ SSC, INTER, DEGREE, PG, MBA, MCA, BLISc, MLISc etc all couses approved by UGC.SRI SAI EDUCATIONAL ACADEMY **Mob : 9032271879/80**

AJY_

### పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

### 4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)
210/- Only
Extra Line 45/- Only

For Ads Contact :
NALGONDA DIST 9985413656 9985413365
SURYAPET DIST 9703618713, 9985401015
YADADRI BHONGIRI DIST 9985410384





**కట్టంగూరు:** కట్టంగూరు మండలం ప్రయాణికుల సౌకర్యార్థం సూర్యాపేట -హైదరాబాద్ మధ్యన సెమి డీలక్స్ బస్సులను నడపాలని కట్టంగూరు మాజీ ఎంపీటీసీ గట్టిగొర్ల సత్తయ్య ఒక ప్రకటనలో కోరారు. ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రయాణికులతో రద్దీగా వెళ్తున్నాయని, దీంతో కట్టంగూరు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

**నల్లగొండ టౌన్:** కలెక్టరేట్ ఎదుట ఆరోగ్యమిత్రలు చేపట్టిన రిలే దీక్ష మూడో రోజూ కొనసాగింది. శిబిరాన్ని సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యుడు సైదాచారి, నాగరాజు, సైదులు, రాధ ఇందిర, వరలక్ష్మి, సంతోష,రోజా తదితరులు సందర్శించి, మద్దతు తెలిపారు.

**కొండమల్లేపల్లి:** విద్యార్థులు సమతుల ఆహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి ఉషారాణి అన్నారు. స్థానిక పాఠశాల విద్యార్థినులకు రక్తపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం రమావత్ నాగేశ్వరరావు, వైద్యుడు రసూల్, సీడీపీవో ఉదయ, సూపర్ వైజర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

**హాలియా:** ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాలియా మునిసిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. స్వచ్ఛత హీ సేవా స్వభావ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా హాలియా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో, పురపాలక సంఘ కార్యాలయంలో పరి శుభ్రతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రవి, ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి పాల్గొన్నారు.

**కనగల్ :** ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ నుంచి ప్రత్యేక స్లూయిజ్ ద్వారా కనగల్ షైలసముద్రం చెరువుకు సాగర్ నీటిని తరలించాలని మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఎస్ఎల్‌బీసీ పనుల పరిశీలనకు వచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, వినతిపత్రం అందజేశారు.

**కట్టంగూరు :** మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బొబ్బిలి రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా గుడిసె రవి, కోశాధికారిగా కాడింగు కుమార్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, ఎన్నికల కమిటీ మెంబర్లు నాగోజు వెంకటాచారి, వెంకన్న, వీర్‌లాల్, జానయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** తిరుమల క్షేత్రంలో లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీరామమందిర కమిటీ అధ్యక్షుడు తల్లం అశోక్ డిమాండ్ చేశారు. ప్రత్యేక కమిషన్‌తో విచారణ జరిపి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

**చింతపల్లి :** బీసీ కులగణన వెంటనే చేపట్టాలని బీసీ సంఘం మండల అధ్యక్షుడు సురిగి జంగయ్య డిమాండ్ చేశారు. గొడుకొండ్లలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని కాంగ్రెస్ అమలు చేయాలని కోరారు.

**డిండి :** మండలకేంద్రంలోని పీహెచ్‌సీకి 108 వాహనం మంజూరయినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తెలిపారు. అంబులెన్స్ కేటాయింపు కోసం ఎమ్మెల్యే బాలునాయక్ మంత్రి దామోదర రాజనర్సింహను కోరడంతో వెంటనే మంజూరు చేశారన్నారు.

**కనగల్:** కనగల్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యురాలు, న్యూకంబాల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంబాల శివలీలారెడ్డికి ఆదర్శసేవా మిత్ర అవార్డుకు ఎంపికైంది. హైదరాబాద్‌లో ఆదర్శ సేవానిలయం వారు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు.

**త్రిపురారం :** ఇటీవల మండలంలోని కంపసాగర్‌లో అవిరెండ్ల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండ భాస్కర్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు, 50కిలోల బియ్యం ఆర్థికసాయం అందజేశారు.

**చిట్యాల:** పట్టణపరిధిలోని శివనేనిగూడెం గ్రామానికి చెందిన నాగిళ్ల సుధాకర్ గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు నూతి సైదులు, బోడ స్వామి సుధాకర్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబసభ్యులకు రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

**నార్కట్‌పల్లి:** జమిలి ఎన్నికల విధానం సరికాదని సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యుడు శ్రీరామోజు వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల కార్యదర్శి చెర్కు పెద్దులు, నాయకులు కల్లూరి యాదగిరి, చింతపల్లి బయ్యన్న ఉన్నారు.

**పెద్దఅడిశర్లపల్లి :** జిల్లా, మండల స్థాయి ఉపాధ్యాయులను మండలపరిషత్ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో తరి రాములు, పాల్వాయి రంగారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంఎన్‌వోలు వెంకటయ్య, శ్రీనయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**హాలియా:** కౌన్సిల్ సభ్యులు కాని వారు అధికారం చెలాయిస్తున్నారని మునిసిపల్ కమిషనర్‌కు రామదుర్గారెడ్డికి 3వ వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. సభ్యుల తరుపున సలహాదారులు పెత్తనం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మునిసిపల్ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని తెలిపారు.

**నేరేడుగొమ్ము:** దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో సామ్యనాయక్ అన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ జంపాల సునీల్‌కుమార్, శిరీష పాల్గొన్నారు.

**చిట్యాలరూరల్ :** పదోన్నతి పొందిన ఆరెగూడెం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నక్క విజయసారథిని ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె రేవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నార్కట్‌పల్లి :** బి.వెల్లెంల ప్రాథమిక పాఠశాల నుంచి పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులు పీ.కృష్ణారెడ్డి, యుగేందర్‌రెడ్డిలకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం వినత నరేశ్, శ్రీను, అంజయ్య పాల్గొన్నారు.